COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 03 ఫిబ్రవరి, 2022.**

## ఉవ్వెత్తున ఛలో విజయవాడకు తరలి వచ్చిన
## ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు అభినందనలు
## రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలి

ప్రభుత్వ నిర్బంధాలు, అరెస్టులు, ఆటంకాలు అధిగమించి ఛలో విజయవాడ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ అభినందనలు తెలియజేస్తున్నది. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ, వివిధ సంఘాల నాయకుల గృహనిర్బంధాన్ని, పలుచోట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగుల ఆగ్రహాన్ని గమనించి సామరస్య పూర్వకంగా చర్చలు జరిపి ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలి. నిర్బంధ చర్యలు విడనాడి సమ్మెను నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ప్రభుత్వం ఉద్యోగులపై దుష్ప్రచారాన్ని కట్టిపెట్టి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఆందోళనకు సిపిఐ(యం) సంపూర్ణ మద్దతును మరోసారి ప్రకటిస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి